క్లుప్తంగా

నేటి నుంచి బడిబాట కార్యక్రమం

పాన్‌గల్: సర్కార్ బడుల్లో ప్రవేశాలను పెంచే లక్ష్యంగా ఈనెల 3వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని మండలంలో ఘనంగా నిర్వహించాలని ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 3వ తేదీ నుంచి 17వ తేదీ వరకు 15 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలను ఆయా రోజుల్లో పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న నాణ్యమైన విద్య, భోజనం, యూనిఫాం, రాత పుస్తకాలు వంటివి ఉచితంగా అందుతున్న విషయాన్ని తల్లిదండ్రులు, విద్యార్థులకు వివరించి అవగాహన కల్పిస్తామని తెలిపారు.

సీఎం సభకు తరలిరావాలి

గోపాల్‌పేట: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 6న నిర్వహించే ముఖ్యమంత్రి కేసీఆర్ మీటింగ్‌కు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండలం కేంద్రంలోని ఓ మినీ ఫంక్షన్ హాల్‌లో రేవల్లి, గోపాల్‌పేట బీఆర్‌ఎస్ నాయకులతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యకర్తలు చొరవ చూపి భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో జనసమీకరణ చేయాలని సూచించారు. అంతేకాకుండా శనివారం రైతువేదికల్లో రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సంధ్య, జెడ్పీటీసీ సభ్యురాలు భార్గవి తదితరులు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థుల ప్రతిభ



కొత్తకోట: పట్టణంలో శుక్రవారం బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గాడ్స్ ఆన్ వారియర్స్ షోటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కరాటే పోటీలు నిర్వహించారు. ఈ టెస్ట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బెల్ట్, సర్టిఫికెట్లను అందజేశారు. రశ్మితకు ఆరంజ్ బెల్ట్, యశ్వంత్‌కు గ్రీన్ బెల్ట్ సాధించారు. విద్యార్థులు ఫండమెంటల్ బేసిక్ కటాస్‌తో పాటు వివిధ విభాగాల్లో చక్కటి ప్రతిభ కనబరిచారని కరాటే క్లబ్ ఫౌండర్ అబ్దుల్‌నబీ తెలిపారు. కార్యక్రమంలో జాఫర్, సాధిక్, హరీష్ యాదవ్, సీనియర్ కరాటే లేడీ ఇన్‌స్పెక్టర్ సుమ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

ఉత్సవ కమిటీకి సన్మానం



పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని కంభాళాపురంలో బొడ్రాళ్ల ఉత్సవాలను దిగ్విజయంగా పూర్తి చేసినందుకు ఆలయ కమిటీ సభ్యులైన రాజవర్ధన్‌రెడ్డి, అశోక్‌కుమార్ రెడ్డి, ఎంపీటీసీ ఎల్లస్వామియాదవ్, విష్ణువర్ధన్ నాయుడు, పులేందర్‌రెడ్డి, వెంకటేష్‌గౌడును గ్రామస్తులు శుక్రవారం ఆలయం వద్ద పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వెంకటేష్, దేగారెడ్డి, కొమ్ము రవి, మాజీ సర్పంచ్ బక్కయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

'ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం'

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం, కాంప్లెక్స్ భవనం, మరికల్‌లో బ్రిడ్జి నిర్మాణం, చంద్రబండ తండాలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమాలు శుక్రవారం చేపట్టారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పెద్దకొత్తపల్లి మండలంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు జొన్నలబొగుడ రిజర్వాయర్ నుంచి బాచారం హైలేవల్ కెనాల్ ద్వార 10వేల ఎకరాలకు సాగునీరు అందించే కాల్వ నిర్మాణం కోసం ప్రభుత్వం వద్ద ఆమోదం కోసం ఫైల్ ఉందని అన్నారు. సాగునీరు అందని ప్రాంతాలకు అచ్చంపేటకు వెళ్లే డిండి కాల్వ ద్వారా సబ్ కాల్వలు అందజేసి సాగునీటిని అందజేస్తామన్నారు. తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణం కోసం 1.75 కోట్లు, చంద్రబండ తండాలో రూ.16 లక్షల నిధులతో గ్రామపంచాయతీ భవన నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. కొల్లాపూర్ ప్రాంత అభివృద్ధికి 167 నేషనల్ హైవేతో పాటు సోమశిల, సిద్దేశ్వరం, బ్రిడ్జి మంజూరు కోసం ప్రతిపాదనలు పంపి మంజూరు చేసిందని అన్నారు. పెండింగ్‌లోని ప్రభుత్వం భూముల్లో ప్లాట్ల పంపిణీ కోసం చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులుకు సూచించారు. నాయినోనిపల్లి మైసమ్మ దేవాలయం వద్ద రూ.3 కోట్లతో చేపట్టిన ఆలయ నిర్మాణం పనులు పూర్తికావొచ్చాయన్నారు. త్వరలో ఆలయం ప్రారంభిస్తామన్నారు. రెండో విడుత గొర్రెల పంపిణీ కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. మేకల గౌరమ్మ, ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, ఎంపీటీసీలు శశికళ శివశంకర్, రేణుకానాగరాజు, ప్రతాప్ రెడ్డి, రాంచంద్రయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి ఉన్నారు.



పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో..



శ్రీరంగాపురం పీహెచ్‌సీలో..



రుక్కన్నపల్లి పంచాయతీ వద్ద



అప్పారెడ్డిపల్లి పాఠశాలలో..

అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ



ఆత్మకూర్‌లోని కోర్టువద్ద న్యాయమూర్తి శిరీష



వనపర్తి మున్సిపల్ కార్యాలయం వద్ద..



పాన్‌గల్ ఎంపీడీఓ కార్యాలయం వద్ద..

ఆత్మకూర్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో సంబురాలు అంబరాన్నంటాయి. శుక్రవారం ఉదయం స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు, తహసీల్దార్, మండల పరిషత్, మున్సిపాలిటీ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, పంచాయతీ కార్యాలయాలపై జాతీయ జెండాలను ఎగురవేశారు. న్యాయమూర్తి శిరీష, తహసీల్దార్ సింధూజ, సీఐ రత్నం, ఎస్‌ఐ మహ్మద్‌జావేద్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, చైర్‌పర్సన్ గాయత్రి, విండో అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి, మార్కెట్‌కమిటీ చైర్మన్ ఎస్‌ఏ రాజు జెండా ఆవిష్కరించారు.

చిన్నంబావి: మండల కేంద్రంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకటరమణమ్మ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవి నారాయణ, తహసీల్దార్ ఘన్సీరాంనాయక్, డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్, సింగిల్ విండో చైర్మన్ బగ్గరి నరసింహారెడ్డి, కొప్పునూరు ఎంపీటీసీ లక్ష్మి, ఇందిర, సీఈఓ నాగరాజు, సింగిల్ విండో డైరెక్టర్లు డేగ శేఖర్ యాదవ్, వెంకటస్వామి, కస్తూర్బా పాఠశాల ఎస్‌ఓ రామాదేవి, టీచర్లు తేజ, ఉమ మహేశ్వరి పాల్గొన్నారు.

వీపనగండ్ల: ఎంపీపీ కమలేశ్వర్‌రావు, తహసీల్దార్ పాండునాయక్, వైద్యాధికారి వంశీకృష్ణ, సర్పంచ్ నర్సింహారెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ శివాజీ, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు శాంతమ్మ, ప్రధానోపాధ్యాయులు వారి వారి కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాలను ఎగరవేశారు. జెడ్పీటీసీ మాధురి, ఎంపీడీఓ కతలప్ప, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య, కోఆప్షన్ సభ్యులు మౌలానాబీ, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: ఎంపీపీ కృష్ణానాయక్, తహసీల్దార్ పరమేశ్వర్, ఎస్‌ఐ శ్రీహరి వారి కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఎరగవేశారు. అప్పారెడ్డిపల్లిలో సర్పంచ్ కృష్ణవేణి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేపట్టి స్వీట్లు పంచారు.

అమరచింత: తహసీల్దార్ షేక్‌చాంద్‌పాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, ఎంపీపీ. డాక్టర్‌చుక్క మాలతి, ఎస్‌ఐ శివనాగేశ్వర్ నాయుడు వారి కార్యాలయాల్లో, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు జాతీయపతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో కమిషనర్ మహమ్మద్‌ఖాజా, వైస్ చైర్మన్ జీఎస్ గోపి. జెడ్పీటీసీ మార్క సరోజ, కౌన్సిలర్స్ మీనుగ లక్ష్మి, సింధు, రాజ్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు షాహిన్‌రఫి, షానవాజ్ ఖాన్, వైస్‌ఎంపీపీ బాల్‌రెడ్డి, నాగభూషణం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అమరచింత మున్సిపాలిటీ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ మంగమ్మ

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సంబురాలు

అమరచింతలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు నరసింహులుగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మార్కెట్ చైర్మన్ ఎస్‌ఏ రాజు, నాయకులు బాలరాజ్, రాజేందర్ సింగ్, వెంకటయ్య, షానవాజ్, రఫీక్ పాల్గొన్నారు.

మదనాపురం: స్థానిక మార్కెట్ యార్డులో చైర్మన్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, గ్రామాల్లో సర్పంచులు మువ్వన్నెల జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంనారాయణ, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీఓ నాగేంద్రం, జెడ్పీటీసీ కృష్ణయ్యయాదవ్, నాయకులు రవీందర్ రెడ్డి, వెంకట్‌నారాయణ, టీసీ నాగన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ చక్రపాణి, ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, ఏఎస్‌ఐ రాందాసు, సర్పంచ్ గోపాల్‌రెడ్డి, డా.హరినాథ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాముయాదవ్, ఎమ్మార్సీ భవనంపై రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ వెంకటయ్యనాయుడు, ప్రభుత్వ జూనియర్ కళాశాలపై ప్రిన్సిపాల్ ప్రకాశంశెట్టి, గ్రంథాలయం సహాయకుడు ఎగ్బాల్ వారి కార్యాలయాలపై జాతీయ జెండాలను ఎగురవేసి, మిఠాయిలను పంచి సంబరాలను జరుపుకున్నారు.

గోపాల్‌పేట: గోపాల్‌పేట మండల కేంద్రంలో ఎంపీపీ సంధ్య, జెడ్పీటీసీ భార్గవి, రేవల్లి మండల కేంద్రంలో ఎంపీపీ సేనాపతి, జెడ్పీటీసీ భీమయ్య జాతీయ జెండాలు ఆవిష్కరించారు.

పెబ్బేరు: పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ కరుణశ్రీ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఆవుల శైలజ, జెడ్పీటీసీ పద్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అబ్రహాం లింకన్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ జగదీష్, ఆజాద్ యువజన సంఘం నాయకులు జాతీయ జెండాను ఎగరవేశారు.

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ కార్యాలయంపై ఎంపీడీఓ ప్రసన్నకుమారి, పీహెచ్‌సీ వద్ద మండల వైద్యాధికారి రాముడు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ కేటీ మల్లేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.



చిన్నంబావిలో రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలు



అమరచింత ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



ఆత్మకూర్‌లోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



మదనాపురం మార్కెట్ యార్డులో..



గోపాల్‌పేట ఎంపీడీఓ కార్యాలయంలో..



వీపనగండ్లలో..



ఆత్మకూర్‌లోని తహసీల్దార్ కార్యాలయం వద్ద...



అమరచింత తహసీల్దార్ కార్యాలయం వద్ద..

నేడు లక్ష్మీవేంకటేశ్వర స్వామి కల్యాణం



స్వామివారి మూల విరాట్



బీసీ కాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయం

అమరచింత: పట్టణంలోని బీసీ కాలనీలో వెలసిన శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి కల్యాణ ఉత్సవ కార్యక్రమాన్ని శనివారం వేద పండితుల సమక్షంలో కనుల పండువగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ నిర్వాహకులు పారుపల్లి చింతన్న, పోబ్బతి వెంకటస్వామి తెలిపారు. శుక్రవారం పుణ్యాహవాచనము, రక్షాబంధనం, స్వామివారికి అభిషేకం, అలంకారం, పందిరి పూజ, ధ్వజారోహణ, అగ్నిప్రతిష్ఠాపన, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. శనివారం ఉదయం ఏడు గంటల నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు హోమం చేస్తామని తెలిపారు. ఉదయం పదకొండు గంటలకు స్వామివారి కల్యాణ వేడుకలు ప్రారంభం అవుతాయన్నారు. కార్యక్రమానికి టీటీడీ హిందూధర్మప్రచార పరిషత్ కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ ఉత్తరపల్లి రామాచార్యులు హాజరవుతున్నట్లు తెలిపారు.

రైతు దినోత్సవాన్ని జయప్రదం చేయాలి



పెద్దమందడిలో మాట్లాడుతున్న జగదీశ్వర్‌రెడ్డి

కొత్తకోట రూరల్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు నిర్వహించే రైతు దినోత్సవాన్ని జయప్రదం చేసేందుకు రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని జిల్లా రైతుబంధు అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. పెద్దమందడి మండల కేంద్రంలోని రైతువేదికలో విలేకరుల సమావేశంలో జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ క్లస్టర్ పరిధిలోని అన్ని గ్రామాల రైతులు ఎద్దుల బండ్లతో పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. సీఎం కేసీఆర్ రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి నేతృత్వంలో జిల్లాను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్య, ఎంపీడీఓ అఫ్జల్, జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, ఏఓ కుర్మయ్య, తదితరులు ఉన్నారు.

వీపనగండ్ల: మండలంలోని ఆరు క్లస్టర్లలో జరగనున్న రైతు సంబరాలలో పాల్గొని జయప్రదం చేయాలని ఎంపీపీ కమలేశ్వర్‌రావు, జెడ్పీటీసీ మాధురి, మండల రైతుబంధు కమిటీ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలోని రైతువేదికతోపాటు సంగినేనిపల్లి, తూముకుంట, బొల్లారం, కల్వరాల, గోపల్‌దిన్నె రైతువేదికల వద్ద ఎడ్లబండ్లు, టాక్టర్లతో ర్యాలీ నిర్వహించాలన్నారు.

పాన్‌గల్: మండలంలోని రైతువేదికల పరిధిలో నిర్వహించే రైతు దినోత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో విజయవంతం చేయాలని ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ వెంకటయ్యనాయుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో అధికారులతో కలిసి వారు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ చక్రపాణి, ఏఓ సాజీద్ రహమాన్, ఏపీఎం సక్రూనాయక్,విండో వైస్ చైర్మన్ కుర్వ బాలయ్య, సర్పంచ్ గోపాల్‌రెడ్డి, పీఆర్ ఏఈ సత్తయ్య, ఏఈఓ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

అమరచింత: పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వార్డు మాజీ సభ్యుడు కేశం నరసింహులుగౌడ్ మృతి చెందడంతో నారాయణపేట డీసీసీ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి, మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అంతక్రియల్లో పాల్గొని పాడే మోశారు. పట్టణానికి చెందిన టీపీసీసీ అధికార ప్రతినిధి కేశంనాగరాజ్‌గౌడ్ తండ్రి నరసింహులు గౌడ్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఇరు జిల్లాల డీసీసీ అధ్యక్షులు అంత్యక్రియల్లో పాల్గొని భౌతిక కాయానికి నివాళులర్పించారు. మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నరసింహులుగౌడ్ మృతికి సంతాపం తెలిపారు. కేశం శ్రీలన్ గౌడ్‌ను పరామర్శించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మృతి పార్టీకి తీరని లోటని డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్‌ఖాన్ తెలిపారు. నల్లబ్యాడ్జీలు దరించి సంతాపం వ్యక్తం చేశారు.

అంధత్వ నివారణకే 'కంటివెలుగు'



ఆత్మకూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగును స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ శరత్ అన్నారు. శుక్రవారం మండలంలోని రేచింతలలో కంటివెలుగు కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. కంటి, దృష్టి సమస్యలు లేకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పరితపిస్తున్నారన్నారు. ఉచితంగా కంటి పరీక్షలు, అవసరమైన వారికి అద్దాలు, మందులు ఇవ్వడంతో పాటు ఆపరేషన్లు చేయిస్తారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నిఖిత, హెల్త్‌సూపర్‌వైజర్లు అయ్యూబ్‌ఖాన్, సురేందర్‌గౌడ్, వైద్యసిబ్బంది ఉన్నారు.

సోనియాగాంధీతోనే తెలంగాణ కల సాకారం



కొత్తకోటలో కాంగ్రెస్ ర్యాలీలో నాయకులు

వనపర్తి టౌన్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీకి రాష్ట్ర ప్రజలు ఎల్లప్పటికీ రుణపడి ఉండాలని డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్‌చందర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ ఆవిర్భవ దినోత్సవాల్లో భాగంగా డీసీసీ కార్యాలయం ఎదుట జాతీయ జెండా ఎగరవేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని రాజీవ్‌చౌక్‌లో సోనియాగాంధీ, చిన్నారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం 1969లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులను సన్మానించారు. కార్యక్రమంలో పీసీసీ డెలికేట్ కిరణ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి సత్యారెడ్డి, నాయకులు కోట్ల రవి, యాదయ్య, అఖ్తర్, సమద్‌మియా, అనీస్ తదితరలు పాల్గొన్నారు.

కొత్తకోట: తెలంగాణలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఇందిరమ్మ రాజ్యం రానుందని మహబుబ్‌నగర్ డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి చెప్పారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, టీపీసీసీ నాయకులు ప్రశాంత్, డీసీసీ కార్యదర్శి బోయేజ్, కృష్ణారెడ్డి, నరేందర్‌రెడ్డి, బీచుపల్లి యాదవ్, గుంత రమణయ్య, గొల్ల బాబు, వాకిటి బాలరాజు, బీసీ సెల్ అధ్యక్షుడు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: పట్టణంలోని గాంధిచౌక్‌లో కాంగ్రెస్ నాయకులు సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గంగాధర్‌గౌడ్, తులసీరాజ్, పరమేష్, నల్గొండశ్రీను, రహ్మతుల్లా, షబ్బీర్, వినయ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు రాములుయాదవ్ స్థానిక కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేశారు. అనంతరం సోనియాగాంధీ, మాజీ మంత్రి చిన్నారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

చిన్నంబావి: తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ ప్రత్యే రాష్ట్ర కలను సాకారం చేసిన సోనియాగాంధీకి కాంగ్రెస్ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, నరేందర్‌గౌడ్, గంగాధర్‌యాదవ్, ఉపసర్పంచ్ పుల్లారెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకటస్వామి, మోహన్‌రెడ్డి, విష్ణు, డీఎస్ రాము, సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం: మండల కేంద్రంలో సోనియాగాధీ చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో సత్యశీలారెడ్డి, అంజాద్‌అలీ, రామచంద్రయ్య, ఆవుల రాఘవేంద్రయాదవ్, వడ్డె కృష్ణ, కావలి అశోక్ కుమార్, కృష్ణవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల: మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలతారెడ్డి, మండల అధ్యక్షుడు బీరయ్యయాదవ్ ఆధ్వర్యంలో సోనియగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో అల్వారు వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, విష్ణు, రాముడు, సుకన్య, రాజశేకర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పెద్దమందడి మండల కేంద్రంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి సత్యారెడ్డి, మండల అధ్యక్షుడు పెంటన్నయాదవ్, శ్రీనివాసులు, మన్యం, గట్టురాజు, దయాకర్, అంజన్‌రెడ్డి, యం .శ్రీనినవాసులు, బిక్యానాయక్, రామ్‌సింగ్, సుదర్శన్‌రెడ్డి, జావేద్, సురేష్, శంకర్‌రడ్డి దితరులు ఉన్నారు.



జిల్లా కేంద్రంలో జాతీయ జెండా ఎగరవేస్తున్న కాంగ్రెస్ నాయకులు